క్లుప్తంగా

కంటి వెలుగు శిబిరం తనిఖీ



కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ నిరంజన్‌

మఠంపల్లి : కంటి వెలుగు కేంద్రానికి వచ్చే వారికి పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ నిరంజన్‌ అన్నారు. మండలంలోని వరదాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్‌ సుధాకర్‌నాయక్‌, సబ్‌ యూనిట్‌ అధికారి అంజయ్యగౌడ్‌, సర్పంచ్‌ బచ్చలకూరి అఖిలబాబు, కంటివెలుగు వైద్యాధికారి డాక్టర్‌ కళ్యాణి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న కరస్పాండెంట్‌, మిత్రులు

హుజూర్‌నగర్‌ : గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు శివ ఇటీవల మృతి చెందారు. కాగా శివ హుజూర్‌నగర్‌లోని చైతన్య పాఠశాలలో 1998– 99 విద్యా సంత్సవరంలో పదవ తరగతి చదివాడు. దీంతో అతనితో పాటు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.78 వేలు సేకరించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న శివ భార్య వాణికి చైతన్య పాఠశాల కరస్పాండెంట్‌ మేరెడ్డి యల్లారెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఆ నగదులో రూ.67లను శివ కూతురు జాస్మిత పేరు మీద బ్యాంక్‌లో ఫిక్స్‌డ్‌ డిపాజిట్‌ చేయించారు. చదువు, కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.11 వేలు ఇచ్చారు. కార్యక్రమంలో తోటి విద్యార్థులు సులువ శ్రీను, కొండేటి శ్రీనివాస్‌, ఇస్మాయిల్‌, పాఠశాల సిబ్బంది అంకిరెడ్డి పాల్గొన్నారు.

నేడు జాతీయ సైన్స్‌ దినోత్సవం

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా విద్యాశాఖ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్వేజన ఫౌండేషన్‌ సహకారంతో జాతీయ సైన్స్‌ దినోత్సవం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండు సీతారామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్‌ శ్రీపాటిల్‌ హేమంత్‌ కేశవ్‌, జిల్లా విద్యాధికారి కె.అశోక్‌, మండల విద్యాధికారి ఎండీ.సలీమ్‌షరీఫ్‌ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

సేంద్రియ సాగుపై మొగ్గు చూపాలి



చిలుకూరులో వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన అలసకాని సైదయ్య పచ్చిరొట్ట ఉపయోగించి సాగు చేసిన వరి పొలాన్ని బుధవారం ఏఈఓ శిరీష పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు వరి సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపాలన్నారు. వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన పొలాలు బాగున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌ అలసకాని జనార్దన్‌, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, కొండా రాంబాబు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



బాలుర ఉన్నత పాఠశాలలో అల్పాహారం అందజేస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్‌

కోదాడఅర్బన్‌ : పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో సమకూరుస్తున్న అల్పాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్‌ అన్నారు. బుధవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో అల్పాహారం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : మండలంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్‌ నిర్వహిస్తున్నందున బుధవారం పలు పాఠశాలల్లో అల్పాహారం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్‌ తమ్మనబోయిన శంకర్‌, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, తీగెల నరేష్‌, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు.. శ్రీసంత్‌ సేవాలాల్‌



కోదాడఅర్బన్‌ : సేవాలాల్‌ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌



మఠంపల్లి : సేవాలాల్‌ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గిరిజన నాయకులు



మునగాల : బరాఖత్‌గూడెంలో..

కోదాడఅర్బన్‌ : గిరిజనుల్లో చైతన్యం, విద్య, సామాజిక అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు శ్రీ సంత్‌ సేవాలాల్‌ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ అన్నారు. బుధవారం పట్టణంలోని భవానీనగర్‌లో నిర్వహించిన సేవాలాల్‌ 284 జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన సంస్కృతి దేశానికి వన్నె తెచ్చిందని అన్నారు. అట్టడుగులో ఉన్న గిరిజనులు ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని చెప్పారు. గిరిజనుల్లో చైతన్యం కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కోదాడలో బంజారా భవన్‌ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ లక్కినేని కిశోర్‌కుమార్‌, ఎంపీపీ జ్యోతి, మున్సిపల్‌ కమిషనర్‌ మహేశ్వర్‌రెడ్డి, గిరిజన నాయకులు ధరావత్‌ హాజీనాయక్‌, బట్టు శివాజీనాయక్‌, భూక్యా హనుమానాయక్‌, మలోతు సైదానాయక్‌, డాక్టర్‌ దశరథ్‌నాయక్‌, లచ్చిరామ్‌, నందులాల్‌, శరణ్‌, శ్రీను, పద్మ, కోటియా, రాజు, రఘు, రాము, జగ్గు, బావసింగ్‌, గిరిజన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సంత్‌ సేవాలాల్‌ జయంతిని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు భూక్యా పాండు నాయక్‌ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్‌ బాలునాయక్‌, భిక్షంనాయక్‌, దుబాయ్‌నాయక్‌, నాగమణి, రాము నాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్‌ సేవాలాల్‌

మునగాల : గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్‌ సేవాలాల్‌ అని పలువురు గిరిజన నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామ పరిధిలోని శ్రీనివాసనగర్‌లో సేవాలాల్‌ మహారాజ్‌ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంగోత్‌ పవన్‌నాయక్‌, బానోతు సురేష్‌నాయక్‌, మాలు నాయక్‌, నాగేశ్వరరావు నాయక్‌, శ్రీకాంత్‌, గోపి, బలరామ్‌, నితీన్‌, గోపి పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

● జెడ్పీ సీఈఓ సురేష్‌



నడిగూడెం మండల పరిషత్‌ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ సురేష్‌

నడిగూడెం : మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జెడ్పీ సీఈఓ జి.సురేష్‌ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్‌ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రిజిస్టర్‌లను పరిశీలించారు. అదేవిధంగా మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో నాలుగు రోజుల పాటు సెంట్రల్‌ సర్వీసెస్‌ అధికారుల బృందం పర్యటించనున్న నేపథ్యంల ఆ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో గ్రూప్‌–1 అధికారులు ఐదు రోజుల పాటు గ్రామ పంచాయతీలో ఉంటూ గ్రామంలోని జీవన విధానం, గ్రామ అభివృద్ధి, పలు అంశాలపై శిక్షణ తీసుకోనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, సర్పంచ్‌ ఎల్‌.నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి డి.ప్రత్యూష తదితరులున్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్‌ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. పెరిగిన ధరల ప్రకారం ప్రభుత్వం గుడ్డుకు రూ.8 ఇవ్వాలని లేని పక్షంలో స్థానిక ఎంఈఓ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వీనర్‌ సయ్యద్‌ రన్‌మియా, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్‌ బాలునాయక్‌, మధ్యాహ్న భోజన కార్మికులు శాంతకుమారి, ధనమ్మ, పద్మ, రాజ్యలక్ష్మి, కళావతి, లలిత, యల్లమ్మ, గోవిందమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణకు శ్రద్ధ చూపాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు, వైద్యసిబ్బంది

పాలకవీడు : ఆరోగ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ వ్యక్తిగత శ్రద్ధ చూపాలని డెక్కన్‌ సిమెంట్‌ పరిశ్రమ వైస్‌ ప్రెసిడెంట్‌ శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలో డెక్కన్‌ పరిశ్రమ పాఠశాల ఆడిటోరియంలో పరిశ్రమ సౌజన్యంతో మిర్యాలగూడెంలోని బాలాజీ హాస్పిటల్‌ వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని మహంకాళిగూడెం, రావిపహాడ్‌, శూన్యపహాడ్‌, జాన్‌పహాడ్‌, కొత్తతండా గ్రామాల ప్రజలు సుమారుగా 350 మంది వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారని, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీ హాస్పిటల్‌ బృందం డాక్టర్‌ సునీత, శశిధర్‌రెడ్డి, సిమెంట్‌ పరిశ్రమ సీజీఎం నాగమల్లేశ్వరరావు, చీఫ్‌ మేనేజర్‌ సూర్యనారాయణ, మస్తాన్‌, పీఎస్‌రావు, జగన్‌, నరసింహారెడ్డి, రమణ, ప్రవీణ్‌, శ్రీనాథ్‌, రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

లంబాడాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

హుజూర్‌నగర్‌ : లంబాడాలు ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని టీఎల్‌హెచ్‌పీఎస్‌ జిల్లా అధ్యక్షుడు ఎం.నాగునాయక్‌ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్‌ జయంతిని టీఎల్‌హెచ్‌పీఎస్‌ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు టీఎల్‌హెచ్‌పీఎస్‌ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు జాటోత్‌ కిషన్‌నాయక్‌, రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరవుతారని గిరిజన పెద్దలు, నాయకులు, పాల్గొనాలని కోరారు. ఆ సంఘం నాయకులు మధు, రవీందర్‌, రమేష్‌, రవి, బాలు, హుస్సేన్‌, చందు, సతీష్‌, సైదా, సంతోష్‌ పాల్గొన్నారు.

మట్టపల్లి హుండీ ఆదాయం రూ. 13,20 ,270

మఠంపల్లి : మట్టపల్లి శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి మహాక్షేత్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణ సహాయ కార్యదర్శి కె. మహేంద్రకుమార్‌, సహాయ కమిషనర్‌ ఈ.రమేష్‌, మిర్యాలగూడ డివిజనల్‌ ఇన్‌స్పెక్టర్‌, ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్‌, మట్టపల్లిరావు, ఈఓ సిరికొండ నవీన్‌ సమక్షంలో లెక్కించారు. నవంబర్‌ 25 నుంచి 2023 ఫిబ్రవరి 15 వతేదీ వరకు రెగ్యులర్‌ హుండీ ఆదాయం రూ. 12,14,610, అన్నదానం ద్వారా1,05, 660 ఇలా రూ. 13,20 ,270 ఆదాయం వచ్చినట్లు వివరించారు. ఈ హుండీ లెక్కింపులో శ్రీ సాయి సేవా సంఘం సభ్యులు 60 మంది, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

కోదాడరూరల్‌ : మండల పరిధిలోని రామలక్ష్మీపురంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కొప్పుల వెంకట్‌రెడ్డి, వైస్‌ చైర్మన్‌గా కొప్పుల సాగర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామన్నారు.

గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి



గరిడేపల్లి : వెలిదండలో శక్తి కేంద్రాల స్ట్రీట్‌ కార్నర్‌ సమావేశంలో మాట్లాడుతున్న భాగ్యారెడ్డి



కోదాడఅర్బన్‌ : సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉపేందర్‌

గరిడేపల్లి : తెలంగాణలోని గ్రామాల్లో చేపడుతున్న సీసీ రోడ్లు, పల్లె పకృతి వనాలతో పాటు తదితర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో నిర్వహించిన బీజేపీ శక్తి కేంద్రాల స్ట్రీట్‌ కార్నర్‌ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి నందిపాటి విజయ్‌, కోఆర్డినేట్‌ సహ కన్వీనర్‌ గుండెబోయిన వీరబాబు, మండల అధ్యక్షుడు నర్సింగ్‌ అంజయ్య, శక్తి కేంద్రాల జిల్లా ఇన్‌చార్జ్‌ సత్యనారాయణ, బూత్‌ కమిటీ అధ్యక్షుడు గోవర్దన్‌, రంగ తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంలో సంక్షేమ పథకాలు

కోదాడఅర్బన్‌ : నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, కేంద్ర పథకాల గురించి గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్దాసు ఉపేందర్‌ అన్నారు. బుధవారం కోదాడలోని అంబేద్కర్‌ కాలనీ 193, 194, 195 బూత్‌ కమిటీలలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ వంగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో స్ట్రీట్‌ కార్నర్‌ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరంకుశ, అవినీతి కుటుంబ పాలనతో ప్రజలు గోస పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బూత్‌ అధ్యక్షుడు, అసెంబ్లీ కన్వీనర్‌ కనగాల నారాయణ, పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు, సీనియర్‌ నాయకులు నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రమీల, సోషల్‌ మీడియా కన్వీనర్‌ కల్యాణ్‌, శ్రీనివాసరావు, మహేశ్వరి, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

చిలుకూరు : తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొలిశెట్టి కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని రామాపురం గ్రామంలో నిర్వహించిన శక్తి కేంద్రాల కార్నర్‌ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా గోస– బీజేపీ భరోసా యాత్రతో ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్‌ నాగచారి, మండల పార్టీ అధ్యక్షుడు మోదుగు శ్రీనివాస్‌రెడ్డి, బూర రమణ, కాశీనాథం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

నడిగూడెం : ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ వాణిజ్య సెల్‌ జిల్లా అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని చెన్నకేశ్వాపురంలో నిర్వహించిన ప్రజా గోస– బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్‌, ఉపాధ్యక్షుడు మేకల నాగరాజు, నాయకులు పరబ్రహ్మచారి, షేక్‌.లతీఫ్‌, చల్లా శ్రీను, కొండ ఉపేందర్‌, సత్యనారాయణ, శ్రీను, కృష్ణయ్య, రంజిత్‌, పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



స్వామివారి కల్యాణంలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



కల్యాణానికి హాజరైన భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని వేపలసింగారంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి 23వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, 8 గంటలకు నిత్యహోమం, బలిహరణ, 11 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం, తదుపరి చక్రస్నానం, మహా పూర్ణాహుతి, మంగళాశాసనం, నీరాజన మంత్రపుష్పాలతో అభిషేకం, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం 6 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నిత్య హోమం, మౌనబలి, ధ్వజ అవరోహణం, రాత్రి 9 గంటలకు శ్రీవారి అమ్మవార్లకు గరుడసేవ, గ్రామోత్సవం, పవళింపుసేవ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

అలరించిన సత్యహరిచంద్ర నాటకం

వేపలసింగారంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి ప్రదర్శించిన పౌరాణిక నాటకం (సత్య హరిచంద్ర నాటకం) అలరించింది. హరిచంద్రుడు, చంద్రమతి, విశ్వామిత్రుడు, లోహితాస్యుడు, నక్షత్రకుడు, సత్యకీర్తి తదితర పాత్రలను చక్కటి పద్యాలతో కళాకారులు మైమరిపింపజేశారు. అనంతరం కళాకారులను స్థానిక కళామండలి ఆధ్వర్యంలో సన్మానించారు. ఆయా కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్‌ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ చల్లా శ్రీలతారెడ్డి, మాజీ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ కడియం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌, ఉపసర్పంచ్‌ సావిత్రి, కొండారెడ్డి, గ్రామపెద్దలు, నిర్వాహకులు, కళామండలి సభ్యులు ధర్మూరి వెంకటేశ్వర్లు,గుండు వెంకటేశ్వర్లు, ముస్తాఫా పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కేసీఆర్‌ కృషి

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌ : గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్‌ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులతో సేవాలాల్‌ జయంతి ఉత్సవం, బంజారా భవన్‌ ప్రారంభోత్సవాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలను పంచాయతీలు చేయడం, గిరిజన రిజర్వేషన్‌, పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ.20 లక్షలు కేటాయించడం , పోడు భూముల సమస్యలను తీర్చడం గిరిజనులపై సీఎం కేసీఆర్‌కు ఉన్న అమితమైన ప్రేమను తెలియజేస్తుందన్నారు. ఈనెల 22న బంజారా భవన్‌ ప్రారంభోత్సవానికి వచ్చే గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కాగా సేవాలాల్‌ ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా భూక్యా చంద్రమౌళిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో మఠంపల్లి జెడ్పీటీసీ బి.జగన్‌నాయక్‌, మాజీ ఎంపీపీ కొండానాయక్‌, నాయకులు బి.చంద్రమౌళి, నగేష్‌ రాథోడ్‌, కృష్ణా, వెంకటేశ్వర్లు, నవీన్‌, రవీందర్‌, తులసిరామ్‌, నాగరాజు, సైదా, శోభన్‌, నరి, పాండు, అశోక్‌, రామారావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గులాబీ జెండా అందరికీ అండా

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌



మోతె : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్‌ పార్టీ నాయకులు

మోతె : గులాబీ జెండా అందరికీ అండా అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ అన్నారు. బుధవారం మండలంలోని విభళాపురం, హుస్సేనాబాద్‌ గ్రామాల్లో నిర్వహించిన బీఆర్‌ఎస్‌ పార్టీ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌ పార్టీకి చెందిన మూడు వందల కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, నాయకులు వెంకటేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

మునగాల : మండలంలోని రేపాల శివారులో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మార్చి రెండవ తేదీ నుంచి పదిరోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని బుధవారం కోదాడ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ ఆవిష్కరించారు. అనంతరం తొలి కరపత్రాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు పానుగోటి రంగా.. ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ పల్లి రమణ, ఉపసర్పంచ్‌ గండు జ్యోతి, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు మొగిలిచర్ల సత్యనారాయణ, గవిని పెద్ద లక్ష్మీనరసింహ, మాజీ ఎంపీటీసీ బత్తుల ఉష, వార్డు సభ్యులు నరసయ్య, రమేష్‌, పార్వతి, గ్రామపెద్దలు సీతారాములు, నరేందర్‌ పాల్గొన్నారు.

ధర్మభిక్షం సేవలు మరువలేనివి



చిలుకూరులో ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్లలో ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం మాజీ ఎంపీ, గీత పనివారల సంఘం మాజీ జాతీయ అధ్యక్షుడు బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గీత వృత్తిదారులకు ధర్మభిక్షం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ధర్మభిక్షం నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు సాహెబ్‌ అలీ, కట్టికోల నాగేశ్వరరావు, దొంతగాని వీరస్వామి, కందుకూరి వెంకటయ్య, సుల్తాన్‌ వెంకటేశ్వర్లు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

బడుగుల కోసం పోరాడిన వ్యక్తి ధర్మభిక్షం

నేరేడుచర్ల : బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఎమ్మెల్యేగా, ఎంపీగా చట్టసభల్లో పోరాడిన మహనీయుడు ధర్మభిక్షం అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. బుధవారం నేరేడుచర్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మభిక్షం 101వ జయంతిలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్‌ రాపోలు నవీన్‌, కేవీపీఎస్‌ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు, జనసేనా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వర్‌రావు, సీపీఐ జిల్లా నాయకులు రావుల సత్యం, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రామస్వామి, నాగార్జున, వెంకన్న, సైదులు, చారి తదితరులున్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి

గరిడేపల్లి : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి రూ.5 వేల పింఛను ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి ప్రసాద్‌ డిమాండ్‌ చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కార్యవర్గాన్ని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు బెజ్జం రమేష్‌లు బుధవారం ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా ఎస్‌కే మస్తాన్‌, ఉపాధ్యక్షుడిగా యడవల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా నేమిలి వీరయ్య, సహాయ కార్యదర్శిగా చింతలపాటి శ్రీను, అనంత్‌ తిరుపతయ్య, కోశాధికారిగా బండ్ల అనంద రావు, సభ్యులుగా కేసర నాగయ్య, పిట్టా పిచ్చయ్య, మాచర్ల కనకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ట్రాఫిక్‌ రూల్స్‌ పాటించాలి

మేళ్లచెరువు : ట్రాఫిక్‌ రూల్స్‌ పాటించి ప్రమాదాలు నివారించాలని కోదాడ మోటార్‌ వెహికిల్‌ ఇన్‌స్పెక్టర్‌ రాచకొండ బాబు సూచించారు. బుధవారం మండల కేంద్ర పరిధిలోని స్థానిక మైహోం సిమెంట్‌ పరిశ్రమ నందు నిర్వహించిన 34వ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు హెల్మెంట్‌, సీట్‌బెల్ట్‌ తప్పనిసరిగా ధరించాలన్నారు. పరిశ్రమ ప్రెసిడెంట్‌ శ్రీనివాసరావు, సేఫ్టీ డీజీఎం సూర్యనారాయణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

మునగాల : ప్రస్తుత వేసవిలో మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని బీఆర్‌ఎస్‌ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు చిర్రా శ్రీనివాస్‌ కోరారు. బుధవారం ఆయన మండలంలోని కలకోవలో కొనసాగుతున్న ఉపాధి పనులను పరిశీలించి మాట్లాడారు.

నేడు, రేపు కనకదుర్గమ్మ జాతర

చిలుకూరు : మండలంలోని కొండాపురం, జెర్రిపోతులగూడెం గ్రామాల్లో గురు, శుక్రవారాల్లో కనకదుర్గమ్మ జాతర నిర్వహించనున్నట్లు ఆయా ఆలయాల కమిటీల సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రభల ఊరేగింపు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు ఉన్నట్లు చెప్పారు. కొండాపురంలో శుక్రవారం రాత్రి లైటింగ్‌ ప్రభ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తండాల్లో వసతుల కల్పనకు కృషిచేస్తా

పాలకవీడు : తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానని ఎంపీపీ భూక్యా గోపాల్‌ అన్నారు. మండలంలోని దేవ్లాతండా గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులు రూ.8 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గిరిజన తండాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ మాలోతు సుమన్‌ నాయకులు మోతీలాల్‌, నరసింహారావు, బాబునాయక్‌, సైదా, కోట్యానాయక్‌, భాస్కర్‌, శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ నాయకుడికి నివాళి

కోదాడరూరల్‌ : మండల పరిధిలోని రెడ్లకుంటకు చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు మల్లెల చిన్నజగన్‌ (46) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సాధినేని అప్పారావు, బ్రహ్మయ్య, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

కల్యాణ మహోత్సవాలకు అంతా సిద్ధం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ 45వ వార్షికోత్సవం సందర్భంగా కల్యాణ మహోత్సవాలు గురువారం నుంచి ఐదు రోజుల పాటు కొనసాగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి బుధవారం తెలిపారు. గురువారం గణపతి పూజ, పుణ్యావచనం, శుక్రవారం నిత్య పూజా విధానం, శనివారం మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమం, రాత్రి శ్రీజగత్‌ జనని గోవిందమాంబ, పరమ పవిత్ర మూర్తి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం అన్నదానం, సోమవారం నిత్యపూజ విధానంతో కల్యాణ మహోత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు.

భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిర ఆవరణలో భోజనశాల నిర్మాణానికి బుధవారం మునగాల మండలం కృష్ణానగర్‌కు చెందిన వీరంరెడ్డి వెంకటరెడ్డి– మమత దంపతులు రూ.26,321లు నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, భిక్షం, మహేష్‌, ఉపేందర్‌ పాల్గొన్నారు.